# పాత నిబంధనను సువార్తలకు కలుపుట

## రెండవ భాగము

## Connecting the Old Testament to the Gospels

## Part -II

## ఉపోద్ఘాతము

ఈ పాఠము యొక్క రెండవ భాగపు గురి, గత పాఠముల యొక్క సంక్షేపములో ఏమి తెలియజేయబడినదో దానితో మత్తయి, మార్కు, లూకాలో యేసు ఇశ్రాయే లీయులకు బోధించిన దానియొక్క సంబంధములు కలుపుట. క్రిందివ్వబడినవి యోహాను సువార్త ముందుమాట (prologue) నుండి తీసికొనిన విషయములు. దయచేసి ఈ రెండు భాగమును మరల చూడుము.

1. "ఆయన (యేసు)లో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను" యోహాను 1:4. యేసు జీవము, మానవుల ఆత్మలకు "జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము." మన ఆత్మలు దేవుని స్వరూపములో రూపింపబడి దేవుని యొద్ద నుండి వచ్చినవి గనుక ఈ సత్యము యేసుక్రీస్తు ద్వారా బయలుపరచబడినది (రోమా 8:1, 2). ఈ సత్యము పిల్లలయందు స్పష్టముగా తెలియబడుతుంది (యోహాను 18:37, 38). యేసు జీవితము మరియు బోధలు నూతన నిబంధన చట్టములైయున్నవి (హెబ్రీ. 8:10-12). క్రైస్తవులముగా మనము ఈ చట్టములను మన హృదయములు, మనస్సులపై ముద్రింపనిస్తే, మనము అదే సమయములో యేసు స్వరూపములోనికి మార్పు చెందుతాము (రోమా 8:29). "అజ్ఞాతిక్రమమే పాపము" 1 యోహాను 3:4. మరో విధముగా చెప్పవలెనంటె, యేసు జీవము మరియు బోధలు మన జీవితములో భాగము కాకపోవుటే పాపము. ఈ విధముగా క్రైస్తవులు తిరిగి జన్మించి, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట వలన దేవునితో సమాధానము కలిగి జీవించుచున్నారు (రోమా 4:25-5:1).

2. "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాస ముంచు వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారేగాని, రక్తమువలననైనను శరీరేచ్ఛలవలననైనను మానుషేచ్ఛల వలననైనను పుట్టినవారు కారు" యోహాను 1:12, 13. యోహాను 3:3-8 చూడండి. "యేసునందు విశ్వాసముంచుట" అనగా, జీవమును గూర్చిన సత్యము మరియు సిలువనందలి మన విశ్వాసమును బట్టి దేవుని కృప, ఈ రెండింటికి ఆయన ఆధారమని విశ్వసించుట. క్రైస్తవులు దేవుని కుమారులుగా గుర్తింపబడతారు. కాబట్టి, మన మహిమాన్వితమైన గుర్తింపు కొరకు ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చునట్లు యేసు సిలువపై మరణించినాడు. యోహాను 7:37-39. రోమా 8:16; 1 యోహాను 3:1 చూడండి. దేవుని కుమారులుగా గుర్తింపుపొంది, పరిశుద్ధాత్మతో సహవాసమును ఆనందించుచున్న క్రైస్తవులలో మాత్రమే యేసు చెప్పిన "జీవజలనదులు" పారతాయి. మనలను మనము మరియు ఇతరులను దృష్టించి పరీక్షించుకొనుట కొరకు మన గుర్తింపు మన కళ్ళజోళ్ళవలె పనిజేస్తుంది. ఇది మన తండ్రి యొక్క ప్రపంచము. ప్రతి ఉదయము ఈ గుర్తింపుతో మేల్కొనుట ఎంత దీవెన!

3. "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను" యోహాను 1:17. యోహాను 3:16లోని కృప, యేసుక్రీస్తు మానవాళి కొరకు వచ్చుటకు ప్రధాన కారణముగా శతాబ్దముల తరబడి బహు శక్తివంతముగా ప్రకటింపబడినది. అనేక మతగుంపులు, సిలువను తమ మత చిహ్నముగా తీసికొని నవి. మానవ జాతికి కృపనిచ్చుట కొరకు మరణించుటకు దేవుడు తన కుమారుని పంపుట సృష్టిలో దేవుని **ఉద్దేశము** కాదు. దేవుడు మానవులను ఎందుకు సృజించి నాడను దానిని గూర్చిన సత్యమేమైయున్నది? క్రైస్తవులు దేవుని తమ తండ్రిగా ఎందుకు పిలుస్తున్నారు? జీవితమును గూర్చిన సత్యమేమైయున్నది? దేవుని కుమారత్వ ప్రణాళిక యేసుక్రీస్తు ద్వారా బోధింపబడి ఉదహరింపబడలేదా? క్రైస్తవులలో అధికశాతము పైన అడిగినవాటన్నింటికి "అవును" అని చెబుతారు. మానవులను సృజించుటలో దేవుని ప్రత్యేక ఉద్దేశమునకు ఒక కారణము ఉన్నది; "క్రైస్తవ సమాజములు" అని పిలువబడు వాటిచేత అది విసర్జింపబడినది. మన ఆత్మల జీవమును గూర్చిన సత్యము, జీవితమును గూర్చిన యేసు సత్యమునకు లోబడ వలెనని కోరుకొనుటను బట్టి అలా అయిఉండవచ్చును. యేసులాంటి క్రొత్త శీలము మరియు వ్యక్తిత్వము ధరించుట కొరకు ప్రాచీన పురుషుని విసర్జించుటకు, యేసు సిలువను మోయుటకు ఈ గుంపులు అయిష్టముగా నున్నవా? లూకా 9:57-62; ఎఫెసీ. 4:20-24; హెబ్రీ. 12:4-14 చూడండి.

వారి గుంపులలోనికి సభ్యులను తోలుకొచ్చుకొనుటకు, మత నాయకులు, సంఘములు అని పిలువబడు మత పూతతో ఉన్న సాంఘిక సంస్థలను స్థాపించినారు. ఇలాంటి మతమును గూర్చి పౌలు తిమోతిని హెచ్చరించినాడు (2 తిమోతి 3:1-9). దేవుని రాజ్యమును ప్రకటించుటకు మరియు పాపపరిహారార్థబలిగా తన్నుతాను అర్పించుకొనుటకు వచ్చితినని యేసు చెప్పినాడు (లూకా 4:43; యోహాను 12:27). జీవము యొక్క సత్యమును గూర్చి మరియు దేవుని ఉద్దేశమును గూర్చి మౌనముగా ఉండనేల (2 తిమోతి 1:9). సృష్టిలో దేవుని సంకల్పమును తెలుపుటకు మరియు దేవునియందున్న జీవములాంటి జీవమును వివరించుటకు, దేవుడు క్రీస్తును

పంపి నాడు. ఈ సత్యమునకు కృప ఆధారముగా ఉన్నది; అయితే కృప జీవమును గూర్చిన సత్యము కాదు. ఆయన నిత్యరాజ్యములో కుమారులను కలిగియుండుట దేవుని సంకల్పము మరియు దేవుని కుమారుని జీవితమును మొదట మనకు చూపుటకు యేసుక్రీస్తు వచ్చియున్నాడు. దేవునితో జీవపు వెలుగులో మనము నడుచునట్లు క్రైస్తవు లకు దేవునితో సమాధానము నిచ్చుటకు మాత్రమే కృప పనిచేస్తుంది (1 యోహాను 1:5-8). లేఖనములలో కృప మన వ్యక్తిగత తీర్పుతో కలుపబడినట్లు మనమెక్కడా చూడము.

యోహాను ముందుమాటలో మనము నేర్చుకొనిన సత్యమిది. ఈ పుస్తకములో మొదటి పాఠము నుండి నాలుగవ పాఠము వరకు ఇది దగ్గరగా కలుపబడినది. **క్రైస్తవులు విని, అర్థము చేసికొని, నమ్మి, మన విశ్వాసముంచుటకు జీవనియమము వరుస క్రమమైన సత్యము.** జీవనియమము అను అంశమును మనము "దాటి" పోలేము మరియు మన బైబిలు అధ్యయనములో పాతనిబంధన నుండి క్రొత్తనిబంధనకు మారుటను సులభముగా నేర్చుకొనుటకు ఎదురుచూడలేము. మనలో ప్రతి ఒక్కరము, "నా ఆత్మ జీవమును అర్థము చేసికొనుటకు యేసు నాకు వెలుగైయున్నాడని నేను నమ్ముచున్నానా?" అని మనలను మనము అడుగుకొనవలెను. క్రొత్తనిబంధన యొక్క జీవనియమములో మన విశ్వాసమునుంచుటకు నిర్ణయించుకొనకుండ, క్రైస్తవులం మన ఆత్మీయ ఎదుగుదలలో ముందుకు సాగలేము. మన వ్యక్తిగత బైబిలు అధ్యయనము మన విశ్వాసమునకు ఆధారము. మన వ్యక్తిగత విశ్వాసము మన "ఆత్మల" ఆత్మీయ ఎదుగుదల కొరకు కదలించు శక్తి అవుతుంది. మనకు విశ్వాసమున్న దానిలో మనము ఎదగాలని కోరుకొంటాము. **దేవుని రాజ్యములో మన పాత్రనందలి క్రైస్తవుని విశ్వాసము, రాజ్యములో నాణ్యమైన జీవమును అనుభవించు వ్యక్తిగా ఎదుగుటకు మనలను కదలించుశక్తి అవుతుంది.**

మత్తయి, మార్కు, లూకాలో దేవుని రాజ్యమును గూర్చిన బోధలు అర్థము చేసికొనుటకు మనము సమర్థులము కాకముందు, మన ఆత్మల జీవపు దృగ్విష యమును గూర్చిన సత్యమును, మన మనస్సులలోని దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి పొరలో దాచుకొనవలెను. "జీవనియమము"ను గూర్చి మనము అజ్ఞానముగా ఉండి, యేసు ఉపమానములను అర్థము చేసికొనుటకు ఎదురుచూడలేము (మత్తయి 13:11-17). ప్రకృతి ధర్మము మన శరీరములను గూర్చిన సత్యమైనట్లుగానే, జీవనియమము మన ఆత్మల యొక్క జీవమును గూర్చిన సత్యమైయున్నది. జీవనియమము, ప్రకృతి నియమపు వరుసలోనికే వస్తుంది. మన శరీరముల కొరకు ప్రకృతి నియమమున్నందున ఆ స్థాయి విశ్వాసమే, క్రైస్తవులు "జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము"లో కూడ కలిగియుండవలెను. ఒకేరకముగా ఉన్న (synaptic) సువార్తలను మరియు క్రొత్త నిబంధనలోని ఇతర ప్రతులను మనము పరిశీలించుచుండగా, మన మనస్సులో ఉంచుకొనవలసిన కొన్ని ఆలోచనలు ఉన్నవి. ఆత్మ యొక్క జీవనియమమును బోధించుట కొరకు, యేసు ప్రకృతి నియమమును గూర్చి తన శిష్యుల యొక్క అవ గాహనపై ఆధారపడినాడు. ఇది ఆయన ఉపమానముల యొక్క ముఖ్య విషయము. ఆయన, వారు ఎరిగి, అర్థము చేసికొనిన భౌతిక విషయములతో తన ఉపమానములను ప్రారంభించినాడు. ప్రకృతి ధర్మమునకు చెందిన ఏదో ఒక దానిలా "దేవుని రాజ్యము ఉన్నది" అని ఆయన చెబుతుండేవాడు. ఈ విధముగా ఆయన ఎరిగిన దాని నుండి ఎరుగని దానిని-దేవుని ఆత్మీయ రాజ్యమును బోధించినాడు. క్రింది ఊహకు బలము చేకూర్చుటకు ఇవ్వబడిన లేఖనములను దయచేసి జాగ్రత్తగా చదవండి.

## పాఠము

నాలుగు సువార్తలలోని దేవుని కథ లేవీయ యాజకత్వ యుగానికి సంబంధిం చినది. ఇది కథ అవుట వలన, మొదటి భాగము యొక్క మూడు, నాలుగు పేరాలలో వృత్తాంతము చదువుటకు ఏర్పాటు చేసిన సూత్రములు అన్వయించబడతాయి. ఈ కథలో కథానాయకుడైన దేవుడు శతాబ్దాలుగా అబ్రాహాము సంతానముతో తన కొక్కనికేగల అసమాన్య అధికారమును బట్టి, పంట కోయుటకు తన కుమారుని పంపించినాడు. మత్తయి 21:33-46లోని ఉపమానములో యేసు శక్తివంతమైన వేదాంత సందేశముతో, ఈ విషాదగాథను విస్తరింపచేసినాడు. దేవుని రాజ్యము భౌతిక ఇశ్రాయేలు నుండి తీసివేయబడి, ఆత్మీయ ఇశ్రాయేలైన - యేసు తన తండ్రి కొరకు కట్టిన సంఘమునకు ఇవ్వబడినది. దేవుని కథలో విరోధియైన సాతానుడు, యేసు "వెదకి రక్షించు" తన పనిని ప్రారంభించిన తరువాత వెంటనే యేసుకు బహిరంగ సవాలు విసరినాడు. లూకా 19:10; మత్తయి 4:1-11; లూకా 4:1-13 చూడండి. ఇశ్రాయే లీయులకు ఆత్మీయ దేవుని రాజ్యము బోధించు గ్రంథకర్తలు ఈ కథను వ్రాసారు మరియు సంఘ ప్రయోజనము కొరకు యేసు బోధలు అందుబాటులోనికి వచ్చినవి.

"క్రీస్తునందు" దేవుని రాజ్యము కొరకు ఫలములు ఫలించుటకు సంఘము ఈ సమాచారమంతటిని కలిగియుండవలెను. దేవుని రాజ్యపరిధిలోనే యేసుకు రాజ్య మివ్వబడుటకు ఇదే కారణము. ప్రస్తుత పరిస్థితిని తెలుపు ఉపమానమును యేసు మత్తయి 22:1-14లో చెప్పియున్నాడు. దేశములన్నిటి నుండి నిత్య ఫలమును తెచ్చుటకు తండ్రి తన కుమారునితో కలిసి పనిచేయుట మనము చూస్తాము. "ఫలము" అని సువార్తలలో ఉపయోగించిన పదము యొక్క "అసలు" అర్థము "దేవుని పిల్లలు" అని. లూకా 3:7-9 చూడండి. నీతి గృహమైన దేవుని రాజ్యము యొక్క సంస్కృతికి తగిన యోగ్యమైన జీవితమును అభివృద్ధిపరచుకొనుట ద్వారా క్రైస్తవులు పరలోకములో నిధిని సమకూర్చుకొంటారు (మత్తయి 6:20; 2 పేతురు 3:13).

మానవులు "మంచి చెడులను యెరుగు" సామర్థ్యమును పొందియుండుట వలన, పరిపక్వత చెందిన మర్త్యుల జీవితము లన్నిటిలో సాతాను తన దుష్ట ప్రభావ మును కనుబరచు సామర్థ్యము

కలిగియున్నాడు. "ఆదాము నందు మనుష్యకుమారు"డైన దేవుని కుమారునిపై కూడ పాపము చేయునట్లు తన ప్రభావము చూపగలనని సాతానుడు అనుకొనినాడు. యోహాను 3:13; మార్కు 1:1; 2:8-12 చూడండి. యేసు పరిచర్యనందు ఒక సందర్భములో, "సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని" అని జవాబిచ్చినాడు (లూకా 10:18; 1 పేతురు 5:8; ప్రకటన 12:7-17). లోకములో సాతాను ప్రత్యక్షతను గుర్తించుట కష్టమేమి కాదు. అది తెలిసికొనుటకు రోజువారి దిన పత్రిక చదివినా లేక వార్తలు విన్న సరిపోతుంది. నజరేయుడైన యేసును చెడును ఎన్నుకొనునట్లు చేయుటలో సాతానుడు తప్పిపోయినప్పుడు, వాడు "మనుష్య కుమారుని"గా వారి మధ్య జీవించుటకు వచ్చిన "దేవుని కుమారుని" యొక్క బోధలను సవాలు చేయునట్లు, పరిసయ్యులను మరియు బలహీనులైన ఇశ్రాయేలీయులను వాడుకొనినాడు.

ఇశ్రాయేలు దేశములో ఆయన రాజ్యమును నిర్వహించుటకు ఆయన ప్రవక్త లను ఉపయోగించుటను గురించి, సువార్తలు దేవుని కొనసాగింపు కథయైయున్నవి. బాప్తిస్మమిచ్చు యోహాను ఒక ప్రవక్తగా వచ్చినాడు. "ఈ సంగతి నంగీకరించుటకు మీకు మనస్సుంటే రాబోవు ఏలీయా యితడే "మత్తయి 11:14 అని యేసు తన శిష్యులను హెచ్చరించినాడు. దేవుని కుమారుడు మరొక ప్రవక్తయైయున్నాడు (అపొ. కార్య. 3:22). యేసు తన కొరకు కాక దేవుని కొరకు ఇశ్రాయేలీయులతో మాట్లాడినాడు (మత్తయి 11:25-27; యోహాను 7:16-18). చివరిసారిగా, ఒక దేశముగా, ఇశ్రాయేలీయు లతో మాట్లాడుటకు దేవుడు యేసుక్రీస్తును ప్రవక్తగా వాడుకొనినాడు. తొమ్మిదవ పాఠములో తెలిపినట్లుగా అది "దేవుని దేశము." కన్య మరియకు యేసు పుట్టే సమయమునకు, ఆయన దేశము మరొకసారి చెరలో ఉన్నది. మత్తయి 1:18-23; లూకా 1:26-38 చూడండి.

యేసు వచ్చుటకు ఎంతో కాలమునకు ముందే, ఇశ్రాయేలుగా, పది గోత్రాలు వారు తమ గుర్తింపును కోల్పోయినారు. పదవ పాఠము చూడండి. ప్రవచింపబడినట్లుగా యూదా చెరనుండి తిరిగి వచ్చినది. వారి కొరకు యెరూషలేములో దేవుడొక మందిర మును కట్టినాడు (ఎజ్రా 6:3-5). యెరూషలేమునకు తిరిగి తీసికొనివచ్చిన యూదుల కొరకు ఆయన గొప్ప ప్రణాళిక కలిగియున్నాడు. వారింకా చెరలో ఉండగా, తన ప్రజలకు అందించుటకు దేవుడు జెకర్యాకు ఇచ్చిన సందేశమును, దయచేసి మరొకసారి చూడండి. జెకర్యా ప్రవచనము, భౌతిక యూదులకు అవతల దేవుని ప్రజల (సంఘము) కొరకు దైవ సమాచారము కలిగియుండి యుండవచ్చును.

> *అప్పుడతడు నాతో ఇట్లనెను-జెరుబ్బాబెలునకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు ఇదే; శక్తిచేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఇది జరుగునని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చెను. గొప్ప పర్వతమా, జెరుబ్బాబెలును అడ్డగించుటకు నీవు ఏ మాత్రపు దానవు? నీవు చదును భూమివగుదువు; -కృప కలుగును గాక కృప కలుగును గాక అని జనులు కేకలు వేయగా అతడు పైరాయి తీసికొని పెట్టించెను. యెహోవా వాక్కు మరల నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. జెరుబ్బాబెలు చేతులు ఈ మందిరపు పునాది వేసి ఉన్నవి, అతని చేతులు ముగించును, అప్పుడు సైన్యముల కధిపతియగు యెహోవా నన్ను మీ యొద్దకు పంపియున్నాడని నీవు తెలిసికొందువు.*
>
> *జెకర్యా 4:6-9*

ఈ మందిరము, దేవుడు సొలొమోను చేత కట్టించిన మొదటి మందిరమంత మహిమ కలది కానప్పటికి, అదే ఉద్దేశమును ఇది నెరవేర్చినది (ఎజ్రా 3:12; 6:15-18). నాలుగు శతాబ్దముల తరువాత, హేరోదు, కైసరు దయతో ఇశ్రయేలుపై రాజైనాడు. గొప్ప నిర్మాణకుడైన హేరోదు, తను మరణించకముందు మందిరమునకు మార్పులు చేర్పులు చేసినాడు (మత్తయి 2:19; 24:1, 2; యోహాను 2:20). "దేవుని రాజ్యము" అని పేరు పెట్టబడిన నా పుస్తకము, నాలుగవ భాగము, "ప్రవచింపబడిన రాజ్యము మరియు ప్రపంచ చరిత్ర" అను మొదటి పాఠములో, దానియేలు నుండి యేసుక్రీస్తు వరకున్న కాలములో, లౌకిక చారిత్రక కథ, బైబిలు సమాచారముతో ఎలా కలిపి అల్ల బడినదో దయచేసి గమనించండి. దీనిని నా వెబ్సైట్లో ఇంగ్లీషు మరియు తెలుగులో కూడ చదువవచ్చును- www.kingdomofchrist.info

హేరోదు మరణించిన తరువాత, ఇశ్రాయేలు ఒక దేశముగా ముక్కలు ముక్కలు అయినది (లూకా 3:1, 2). ఇశ్రాయేలుతో దేవుని సంబంధమును గూర్చి, ఆయన ప్రజలు ఆయన నిబంధనలకు విశ్వాసముతో ఉన్నప్పుడు, వారిని కనిపెట్టుటకో లేక నియంత్రించుటకో వేరే దేశములను ఆయన అనుమతించలేదని గత పాఠము చూపించినది. అయితే మలాకీ నుండి సువార్తల వరకు నాలుగువందలకు పైగానున్న సంవత్సరముల కాలములో, బబులోను చెరనుండి యెరూషలేమునకు దేవుడు తీసికొని వచ్చిన ప్రజలు, ఏదో ఒక విధముగా మరొకసారి దేవునికి విరోధముగా తిరుగబడినారు. ప్రవక్తయైన మలాకీ మరియు యేసుక్రీస్తు ఇద్దరు వారి బలహీనతలను గూర్చి స్పష్టముగా వర్ణించినారు. మత్తయి 23:1-39 మరియు లూకా 11:37-54లో యూదా మత నాయకత్వపు పాపములను గూర్చి యేసు సంగ్రహమును చూడండి. సువార్తలలోని దేవుని కథనందు, ఆయన ఎవరితో నిబంధనలు చేసినాడో వారి కొరకు బయలుపరచిన ఆయన ఓర్పును, విశ్వాస్యతను మనము చూస్తాము. వీరు యాకోబు ద్వారా అబ్రా హాము సంతానమైయున్నారు. యేసు ఎవరికి దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడో, వారే అబ్రాహాముతో దేవుడు వాగ్దానము చేసిన ప్రజలు (లూకా 4:43). ఆరవ పాఠము చూడండి. అబ్రాహాము సంతానములో అత్యధికులు "వెలుపటి చీకటిలోనికి త్రోయ బడుదురు; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును" మత్తయి 8:10-12 అని చెప్పబడినప్పటికి, వారు మెస్సీయ దేవుని రాజ్యమును ప్రకటించుట విను అవ కాశము అనుగ్రహింపబడియున్నారు. యూదులు, అన్యులు కలిసిన "వాగ్దాన పిల్లలు," దేవుని కుమారుని ద్వారా దేవుని రాజ్యమును గూర్చి విను ఆత్మీయ విందులో భాగస్తుల వుటకు చివరకు అనుమతింపబడినారు. సంఘము వ్రాయబడిన సువార్తలు చదువు చుండగా ఇది వారికి సంభవించినది.

ప్రధాన యాజకుని కుటుంబమునకు చెందినవారు, మృతుల పునరుత్థానమును నమ్మకపోయినప్పటికి, యేసు భూమిపై జీవించిన కాలములో ఇంకా లేవీయ యాజకత్వము పనిజేస్తూ ఉన్నది (లూకా 20:27). కయప మరియు మహాసభలోని కొందరు ప్రముఖులు తమ గౌరవప్రదమైన స్థానములను కాపాడుకొనునట్లు, ప్రధాన యాజకుడయిన కయప యేసు మరణించవలెనని ప్రవచించినాడు (యోహాను 11:45-53). కాబట్టి, ఇప్పుడు, లోక మతములలోని అనేకమంది మత నాయకులు, వారి పరిచర్యలను ఆర్థిక, సాంఘీక బహుమానములు పొందునట్లు చేయగలిగినారు (లూకా 16:14; 20:45-47). ఆయన మరణించవలెనని వారు నిర్ణయించుకొనిన తరువాత, కయపను మరియు అదే వర్గమునకు చెందిన కొంతమంది నాయకులను కలిసే అవకాశము యేసునకు వచ్చినది. ఇశ్రాయేలు నాయకుల యొక్క ఆత్మీయ బలహీనతగల చరిత్రను పునర్వీక్షించునట్లు, ద్రాక్షతోట యాజమాని, గృహ నిర్వాహకు లను గూర్చిన ఉపమానమును యేసు ఉపయోగించినాడు. యేసు ఉపమానములోని కథాభాగములో శ్రోతలు పట్టుబడినారు మరియు వారితో పాటు వింటున్న "ధర్మశాస్త్రోప దేశకులు, ప్రధాన యాజకులు" ఖండింప బడినారు. లూకా 20:9-19 చూడండి. యాజకత్వము దుష్ట మనుష్యుల ద్వారా నడిపింపబడినప్పటికి, దేవుడు లేవీయ యాజ కత్వమును గౌరవించుట కొనసాగించినాడు. ఆయన చిత్తమును నెరవేర్చు ప్రజల కొరకు, మరొకసారి మనము దేవుని ప్రేమ, ఓర్పు, విశ్వాస్యతను చూస్తాము.

ఇశ్రాయేలీయులలో మెస్సీయ కొరకు ఎదురు చూచు, పేతురు అతని సహో దరుడైన అంద్రెయలాంటి అనేకమంది ప్రజలు ఉన్నారు (యోహాను 1:40-42). ఆయన ఏమి చేస్తాడో అనే దానిని వారు పూర్తిగా అర్థము చేసికొనలేదు గాని అయితే ఆయన వారు కోరుకొనిన నాయకత్వమును ఇస్తాడని వారికి తెలుసు. యేసు నాయకత్వము దేవుని జ్ఞానమైయున్నది. ఆలోచించు, ఉపాయము పన్ను మరియు కార్యము జరిగించు మానవ జ్ఞానము కన్న ఎంతో ఉన్నతమైన స్థాయిలో అది పని చేస్తుంది. దేవుడు నిరంతరముగా తన జ్ఞానమును తెలియజేసినప్పటికి, ఆయన మానవులకు ఎన్నుకొను అవకాశమును అనుమతించినాడు. యూదులు తరచూ మంచికి బదులుగా చెడును ఎన్నుకొనినారు. యాకోబు బావి దగ్గర ప్రకటింపబడినది - "క్రీస్తు అనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయును" యోహాను 4:25. చెడిపోయిన యాజకత్వము నందే యూదులు దేవుని ఆరాధిస్తూ దేవాలయములో సేవజేయుచున్నారు. జెకర్యా యాజకుడిగా సేవచేసినాడు (లూకా 1:5). భూమిమీద ఆయన జీవితములో ఎనిమిదవ రోజున యోసేపు, మరియలు యేసునకు సున్నతి చేయించినారు (లూకా 2:21). పన్నెండు సంవత్సరముల తరువాత వారింక ఆయనను "పస్కా పండుగకు" యెరూషలేమునకు తీసికొని వెళ్ళుచున్నారు (లూకా 2:41). యేసు లేవీయ యాజకత్వపు పనిని గౌరవించినాడు (లూకా 5:12-14). యూదా తత్వవేత్తల ద్వారా ధర్మశాస్త్ర పునరు ద్ధరణ అను ఆలోచనను ఆయన గౌరవించలేదు (మత్తయి 15:1-9). దేవుని రాజ్యము నకు మరియు యేసు తన తండ్రి కొరకు కడుతున్న సంఘమునకు "యూదా-క్రైస్తవ్యము" అని పిలువబడు దానితో ఏ సంబంధము లేదు. లేవీయ యాజకత్వము నకు మరియు ప్రజల కొరకు దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రమునకు-యేసు నిరంతరము ఎదుర్కొంటున్న పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రో పదేశకుల ద్వారా వ్యాపింపజేయబడిన మతముతో ఏ సంబంధము లేదు.

నేటి క్రైస్తవుల కొరకు దీనిలో పాఠమున్నది. లేవీయ యాజకత్వమును మరియు చెడ్డ మనుష్యుల దృష్టిలో మిగిలిన ఇశ్రాయేలు దేశమును దేవుడు నిర్వహించినాడు. మెస్సీయ వచ్చువరకు దేవునికి మరియు ఆయన "వాగ్దాన పిల్లల"కు మధ్య సంబంధ మును నిర్వహించుటకు వీరు పనిచేసినారు. నేడు, "తువాలు పళ్ళెము" నాయకత్వ పద్ధతిని తిరస్కరించిన ప్రజల ద్వారా అధిక మత ప్రపంచము నియంత్రించబడుతు న్నప్పటికి, దేవుడు తన మనస్సును మార్చుకొనడు. "తువాలు పళ్ళెము"లాంటి నాయకత్వ మును మాత్రమే యేసు అధికారికము చేసినాడు (మత్తయి 20:20-28). దేవుని, రాజు మరియు యాజకునిగా ఆయన క్రైస్తవులకు సేవచేసినాడు (లూకా 22:24-30; యోహాను 13:12-17; హెబ్రీ. 1:8; 4:14-16). "చురుకుగా సేవచేస్తూ ఉండగ నడిపించు" అనునది ఉద్దేశమైయున్నది. అనేక మత గుంపులలో మనము చూస్తున్నట్లుగా దేవుడు ఎప్పుడు "అగ్రపీఠపు" పద్ధతిని నియమించలేదు. సంఘముగా తమకు తాము కూడుకొనిన గుంపులన్నిటిలో పెద్దల ద్వారా పర్యవేక్షించబడుతున్న సంఘమును కనుగొనుట కష్టమైనది (అపో. కార్య. 14:23). "సముద్రతీరమందలి యిసుకవలె" ఆది. 22:17 ఉండవలసిన ప్రజలు, రక్షింపబడినవారిలో "శేషమే" మిగులుటకు, అబ్రాహాము సంతానమునకు కారణమైనవి ఇలాంటి సమస్యలే.

"మంచి ముత్యములను" వెదుకుచున్న క్రైస్తవులు, తమ కొరకు తాము బైబిలు చదువుట నేర్చుకొనుట ద్వారా దేవుని వాక్యము పట్ల విశ్వాసముతో ఉండగలరు. తమ కొరకు తాము బైబిలు చదువుట నేర్చుకొనని వారు ఇతర నరమాత్రుల "జీవితపు పెట్టె"లో మిగిలిపోతారు. మన కొరకు బైబిలు చదువుటకు ఇతర ప్రజలపై "ఆధారపడు అవివేకము"నకు మనలను మేల్కొలప వలెనని ఒకడు మత ప్రపంచమువైపు చూస్తాడు. రాజ్యమును అందులోని జీవమును స్వతంత్రించుకొనుట కొరకు, ప్రజలు రాజ్యములో ఉండాలి, రాజ్యము ప్రజలలో ఉండవలెను (మత్తయి 19:29; 25:34; లూకా 17:20, 21; కొలొస్స. 1:12, 13). మన ప్రస్తుత మరియు నిత్య రక్షణ, దేవుని రాజ్యమును అర్థము చేసికొను "వాస్తవ సమయమును" కోరుతుంది.

"ఒకడు-ప్రభువా, రక్షణ పొందువారు కొద్దిమందేనా? అని ఆయనడుగగా" లూకా 13:23; "ఇరుకు ద్వారమున ప్రవేశింప పోరారుడి" అని యేసు తన శ్రోతలను ప్రోత్సహ పరచినాడు. దేవుని రాజ్యములోని జీవములో ప్రవేశించుటను గూర్చిన ఆయన ప్రకట నను అనుసరించి వచ్చిన సంభాషణ, దేవుని ఎరుగుట మరియు దేవుని చేత ఎరగ బడుట అను సూత్రమునకు కేంద్ర బిందువైనది. యేసుక్రీస్తును గూర్చిన సువార్త, క్రైస్తవుల తండ్రి పాత్రలో ఉన్న సర్వశక్తిమంతుడైన దేవుని గూర్చినది. తన తండ్రి కుటుంబముగా, తన తండ్రి కొరకు యేసు నిర్మిస్తున్న సంఘము యొక్క దృష్టి కోణమును క్రైస్తవులు కలిగియుండవలెను (మత్తయి 7:21-23; 12:48-50; హెబ్రీ. 2:10-16). తలిదండ్రులకు వారి పిల్లలు తెలుసు, పిల్లలకు వారి తలిదండ్రులు తెలుసు. ఈ విధముగానే యేసు రక్షింపబడు వారి సంఖ్యను అడిగిన వ్యక్తికి జవాబిచ్చి నాడు. దేవుని దగ్గర నుండి మానవుల కొరకు యేసు తెచ్చిన సత్యముపట్ల మనము శ్రద్ధ నిలుపవలసియున్నది. దేవుని రాజ్యములో దేవుని కుమారుని జీవితము, మతము, రక్షణ యొక్క "మానవ జ్ఞాన" ఉద్దేశములకు పూర్తిగా వేరైనది. ఆయన సంభాషణలో యేసు కృపను గూర్చి మాట్లాడలేదని దయచేసి గమనించండి (లూకా 13:24-30). కృప ఇప్పటివరకే. తీర్పు దినము, దేవుడు తన పిల్లలను తన ఆత్మీయ రాజ్యములోనికి సమకూర్చుటను గూర్చినది. మత్తయి 11:25-27; లూకా 8:19-21 చూడండి. యేసు మరల వచ్చినప్పుడు, సమయమునకు మరియు భౌతిక విషయములకు ద్వారమును మూసివేస్తాడు (లూకా 20:34-36).

లోకములో భౌగోళిక స్థలము మరియు కాలములోనికి, బాప్తిస్మమిచ్చు యోహా నును మరియు యేసుక్రీస్తును అద్భుత రీతిగా తీసికొనివచ్చుటకు, చరిత్రలో దేవుడు చేసిన ప్రధాన కదలికను గూర్చి మత్తయి, లూకాలోని మొదటి నాలుగు అధ్యాయ ములు వ్యక్తిగత వృత్తాంతములను కలగియున్నవి. మత్తయి, లూకాలు వారి పుట్టుకలతో వీరి సువార్తలను ప్రారంభించి, దేవుని రాజ్యమును గూర్చిన యేసు ప్రారంభబోధకు మనలను నడిపించినారు (మత్తయి 4:17; లూకా 4:43). యూదులు మరియు విమర్శకుల ప్రయోజనార్థము, ఈ నాలుగు అధ్యాయమలు అనేక ప్రవచనములను నెరవేర్చినవి. అవి, చారిత్రక మరియు ప్రాథమిక సంబంధములను పాత నిబంధనకు కలిపినవి. ఈ చారిత్రక కథ, ఈ పుస్తకములో ఐదు నుండి పది పాఠములకు కలుప బడినది. ప్రవచన నెరవేర్పులకు ఈ వృత్తాంతములను కలుపుటకు ఈ పాఠములో స్థలము చాలదు. దయచేసి "దేవుని రాజ్యము" అను నా పుస్తకములో నాలుగవ భాగమును చూడండి.

మత్తయి, లూకా ఇద్దరు ప్రతిపక్షనాయకుడైన సాతానును పరిచయము చేసినారు. భూమిపై యేసు పరిచర్యలో ప్రధాన పాత్ర పోషించిన పరిశుద్ధాత్మను కూడ వారు పరిచయము చేసినారు (మత్తయి 3:11, 16; 4:1; లూకా 3:22; 4:1; యోహాను 3:34). పరిశుద్ధాత్మ దేవుని కుమారునితో తోడుగా నుండుట ప్రారంభించిన తరువాత, యేసు తరచూ ప్రకృతి నియమములను మార్చినాడు. అదే అద్భుతము (మత్తయి 8:23-27; లూకా 7:14). రాజుగా, యాజకుడుగా యేసు పరమునకు తిరిగివెళ్ళిన తరువాత, దేవుని కుమారులు, కుమార్తెల ఆత్మీయ ఎదుగుదలలో పరిశుద్ధాత్మ నాయకత్వ పాత్రను తీసికొనినాడు (2 కొరింథీ. 6:18; రోమా 8:5-27; 2 థెస్స. 2:13-15). యేసు సిలువపై మహిమపరచబడిన తరువాత, ఆయన పునరుత్థానము దేవుని ద్వారా సంపూర్తి చేయబడనంతవరకు, పరిశుద్ధాత్మ ఈ పనిని ప్రారంభించలేదు (యోహాను 7:37-39). బాప్తిస్మమిచ్చు యోహాను, నజరేయుడైన యేసుకు బాప్తిస్మమిచ్చు చారిత్రక విషయము నొద్ద మార్కు తన సువార్తను ప్రారంభించినాడు. "వెంటనే ఆయన నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చుచుండగా ఆకాశము చీల్చబడుటయు, పరిశుద్ధాత్మ పావురము వలె తన మీదికి దిగివచ్చుటయు చూచెను. మరియు నీవు నా ప్రియకుమారుడవు, నీయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" మార్కు 1:10, 11. మన తీర్పు దినమున, ప్రతి క్రైస్తవుడు దేవుని దగ్గర నుండి ఈ ప్రకటననే వినవలసి ఉంటుంది. దాదాపు మార్కు సువార్తలోని సమాచారమంతా మత్తయి, లూకా సువార్తలలో కనుగొనబడవచ్చును.

క్రైస్తవులైన బైబిలు విద్యార్థులు, నేర్చుకొనుటలో, నమ్ముటలో, మన విశ్వాస మును వరుస క్రమములో బైబిలు అంశములపై ఉంచుటలో మనలను మనము శృతి చేసికొనవలసియున్నది. మరోవిధముగా చెప్పవలెనంటె, పాత నిబంధనలో అబ్రా హాము సంతాన మును గూర్చిన దేవుని కథను అనుసరించుట నేర్చుకొననంత వరకు సువార్తలను మనము జ్ఞానయుక్తముగా చదువలేము. ఒకే రకమైన (synoptic) సువార్తలకు మరియు గత పాఠములలోని దేవుని కథకు మధ్య ఈ పాఠములో పైన చెప్పిన భాగ ములో చారిత్రక సంబంధములు కలుపబడినవి. మిగిలినది, యేసు దేవుని రాజ్యమును తెలియజేయుట, విని మరియు అర్థము చేసికొనుటకు సమర్పింపబడినది.

వారు చూడని, అయితే చాలా వాస్తవమైన రాజ్యపు ఆత్మీయసూత్రములు వారు వినునట్లు, అబ్రాహాము సంతానమును తన యొద్దకు ఆకర్షించుటకు యేసు ఉప యోగించిన వ్యూహములను మొదట ఆలోచించుదుము. ప్రకృతి నియమమును మార్చు శక్తి యేసుకు ఉన్నప్పటికి, మానవుల జీవిత ధర్మములను మార్చలేదు. మనలను సృజించిన విధానములోనే దేవుడు ఎల్లప్పుడు మానవులతో వ్యవహరిస్తాడు; కాబట్టి, యేసు వ్యూహములు మానవ స్వభావమునకు సాధారణమైనవి. అనగా ప్రజలు ఈ కథను ఒక ప్రత్యేకమైన విధానములో చదువగలరు. ఆత్మీయ మనస్సుగల క్రైస్తవుల నుండి ఏమి దాచబడలేదు. "సాధారణ మనుష్యుల" నుండి ఆత్మీయ వైఖరి దాచబడినది. మత్తయి 13:11-17; 1 కొరింథీ. 3:1-3 చూడండి. ఆత్మీయ మనస్సుగల క్రైస్తవుడు, దేవుని

వాక్యమునుండి సమాచారమును సేకరించువాడు. ఇది మనకు, దానిని గూర్చి ఆలోచించుటకు, దానిపై ధ్యానించుటకు, చివరిగా "దాని అర్థము ఇదే అని నేననుకొంటున్నాను" అని చెప్పుటకు కొంత ఆధారాన్ని ఇస్తుంది. దేవుని వాక్యము తెలియజేయబడిన సందర్భములోనే దానిని మనము అర్థము చేసికొనుటకు చూస్తాము. మనము అర్థము చేసికొనిన దానిని నమ్ముతున్నామా అని తరువాత మనము నిర్ణయించుకొనవలెను. నమ్మువారు, వారి ఆలోచనను లోకము నుండి పరలోకము వైపునకు త్రిప్పుకొనుటకు సిద్ధపడి ఉంటారు. ఆత్మీయ రాజ్యములోనికి మన ఆలోచనను కదలించు క్రమము, మనము నమ్మేది సత్యము అని విశ్వసించుటకు నిర్ణయించు కొనుట -మన జీవితములకు ఇప్పుడు ఎల్లప్పుడూ జవాబుగా దానిని విశ్వసించుట.

భూమిమీద తన పని జరిగించుట కొరకు యేసు ఉపయోగించిన కొన్ని వ్యూహ ములు క్రిందివ్వబడినవి:

1. "చుట్టుప్రక్కల తిరుగుట" ద్వారా తర్ఫీతు నిచ్చుటకు ఆయన పన్నెండుమంది జట్టును ఎన్నుకొనినాడు. ఇశ్రాయేలీయులకు రాజ్యమును గూర్చి బోధించుచుండగా యేసు దేవుని రాజ్యమును గూర్చి అపొస్తలులకు బోధించినాడు. దానిని "సంచార అపొస్తలుల పాఠశాల" అని పిలువవచ్చును, అయితే, దాని మీద ఒక నామ పలకము తగిలించుటకు అక్కడొక భవనము లేదు (లూకా 9:57-60). ఆయన నాయకుడు; అయినప్పటికి, ఆయన దైవనాయకత్వమైన "తువాలు పళ్ళేము" మనస్సుతో ఆ జట్టుకు సేవ కూడ చేసినాడు (లూకా 6:12-16). నేడు ప్రపంచ సువార్తీకరణకు ఇది అద్భుతమైన వ్యూహము. దీనికి కావలసినదంతా, దేవుని రాజ్యమును బోధించగల ఒక ఆత్మీయ నాయకుడు మరియు మార్పుచెందిన పన్నెండు మంది ప్రజలు.

2. పరిశుద్ధాత్ముడు ఆయన పనిలో జతకలసిన తరువాత యేసు ప్రకృతి నియమమును మార్చగల శక్తికలిగినవాడైనాడు.

    ఎ. యేసు ఒక కుష్ఠురోగిని ముట్టినాడు అతడు స్వస్థపరచబడినాడు. లేవీయ యాజకత్వ చట్టముపై ఉన్న గౌరవమును బట్టి ఆయన స్వస్థపరచబడిన కుష్ఠురోగిని "యాజకుని యొద్దకు"పంపించినాడు. మత్తయి 8:3, 4.

    బి. అన్యుడైన శతాధిపతి సహాయము కొరకు యేసును అడిగినాడు, "ప్రభువా నా దాసుడు పక్ష వాయువుతో మిగులు బాధ పడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి, ఆయనను వేడుకొనెను." అతని దగ్గరకు రాకుండానే యేసు ఆ దాసుని స్వస్థ పరచినాడు. శతాధిపతి విశ్వాసమును చూచి ఆయన ఆశ్చర్యపడినాడు. మత్తయి 8:5-10.

    సి. యేసు పేతురు అత్త జ్వరమును పోగొట్టినాడు, "అంతట ఆమె లేచి ఆయనకు ఉపచారము చేయసాగెను." మత్తయి 8:15.

    డి. తర్ఫీతు పొందుతూ భయపడిన, అపొస్తలులను కాపాడుటకు ఆయన గాలిని సముద్రమును గద్దించినాడు. "అల్ప విశ్వాసులారా, ఎందుకు భయపడు చున్నారు" అని ఆయన వారిని ప్రశ్నించినాడు. మత్తయి 8:23-27.

    ఇ. చివరిగా, అనేకమంది ప్రజలను తంత్రములో పెట్టు ప్రకృతి ధర్మమును యేసు మార్చినాడు. ఆయన మరణించిన బాలికను తిరిగి భౌతిక జీవమునకు తెచ్చినాడు. **"ఈ సమాచారము ఆదేశమంతటను వ్యాపించెను."** మత్తయి 9:18-26 చూడండి.

ఈ వృత్తాంతములన్నిటిని తన సువార్తలో కలుపు మత్తయి నిర్ణయమును గూర్చి మనము అనేక ముగింపులను చూడవచ్చును. ఒకటి, దేవుని నుండి వచ్చిన తన సందేశమును వినుటకు ప్రజా సమూహమును సమకూర్చుట ఆయన ఉద్దేశమై యున్నది. రెండు, "దేవుని ఎరుగుట," క్రైస్తవ జీవితము మరియు తీర్పునకు ప్రాముఖ్య మైనందున, దేవుని మరియు తనను వ్యక్తులుగా బయలుపరచుట యేసు పద్ధతియై యున్నది (యోహాను 14:11; 17:3; 1 కొరింథీ. 1:21). మూడు, గాయపడుతున్న ప్రజలకు సహాయము చేయుటకు ఆయన దయ ఆయనను పురికొల్పినది. ఏదో విధముగా, ఇవి వాస్తవమైన వ్యక్తిగత వృత్తాంతములు. "దేవుని గ్రంథములో ఈ కథను ఇక్కడే ఉంచుటకు పరిశుద్ధాత్ముడు గ్రంథకర్తను ఎందుకు నడిపించినాడు? అని బైబిలు విద్యార్థులు అడుగుతారు. మరెక్కువగా చదువుట ద్వారా మనమీప్రశ్నకు జవా బిచ్చుటకు ప్రయత్నిస్తాము. చదువగలిగిన ఏ క్రైస్తవుడైనను ఈ వృత్తాంతములన్నిటిని చదువవచ్చును. వాటిని గురించి మనము ఆలోచించవచ్చును మరియు ఈ చిన్న కథలో దేవుడు, యేసుతో ఏమి చేస్తున్నాడో మనం ఊహించవచ్చును. కథను వినుట, కథను గురించి ఆలోచించుట మరియు ముగింపునకు వచ్చుట; నేర్చుకొనుటకు దేవుడు మన మనస్సులలో రూపించిన పద్ధతి ఇది. అదే సమయములలో దేవుడు ఊహాశక్తితో మానవులను సిద్ధ పరచియున్నాడు. అదే యేసు మన రాజుగా దేవుని కుడిపార్శ్వమున నిలువబడి యున్నాడని మనము ఊహించగలమా? ఆయన అదే వ్యక్తి కాదా? మనము శ్రమననుభవిస్తున్నప్పుడు ఆయన ఇంకా మనపట్ల దయ చూపు తాడా? ఆయన పరిశుద్ధ రక్తము మన పాపపరిహారార్థబలియైయున్నది. ఆయన ప్రతి పగలు రాత్రి, ప్రతి దినము ప్రతి రాత్రి మన వ్యక్తిగత ఉత్తరవాదియైయున్నాడు. దేవుని రాజ్యములో మనమేమి అర్థముచేసికొనినామో దానిలో మన విశ్వాసముంచుటకు మన ఊహాశక్తిని అన్వయించవలసి యున్నది; లేనిచో, మన విశ్వాసపు ముఖ్య విషయపు సారాంశమును మనము ఆనందించలేము.

మత్తయి తన సువార్తలలో ఆదే భాగములో మరి రెండు వృత్తాంతములను తెలియ జేసినాడు. మనము ఆలోచించుటకు అవి ఇతర అంశములను తెరుస్తున్నవి:

1. యేసు దయ్యముల ద్వారా "దేవుని కుమారుని"గా గుర్తింపబడినాడు. దయ్యములు ఆయనతో సంభాషించినవి ఆయన వాటి కోరిక ప్రకారము జరిగించినాడు (మత్తయి 8:28-34). ఒక ప్రక్క తన స్వంత పట్టణస్తులు, మెస్సీయను గూర్చి యెషయా ప్రవచనముతో ఆయన తన్ను తాను గుర్తించుకొనినప్పుడు, కొండకొన నుండి ఆయనను క్రిందికి పడద్రోయుటకు ప్రయత్నించగా, నజరేయుడైన యేసును దేవుని కుమారునిగా దయ్యములు కచ్చితముగా ఎలా గుర్తించినవో నమ్మశక్యముగాకుండ ఉన్నది. లూకా 4:14-30. రెండు ముగింపులు చేయవచ్చును: ఒకటి, దుష్ట ప్రజలతో తమ శక్తిని అభ్యసించుటకు సాతానును, దయ్యములను దేవుడు అనుమతించిన చోట చురుకైన ఆత్మీయ ప్రపంచమున్నది. క్రైస్తవులకు వ్యతిరేకముగా సాతాను తన పథకములలో ఉపయోగించునట్లు దుష్ట ప్రజలు శక్తివంతమైన ఆయుధములను వృద్ధిచేస్తారు (ఎఫెసీ. 6:10-18). రెండు, సాతాను మరియు దయ్యములతో కలిపి ప్రపంచ శక్తిలన్నిటిపైన యేసుకు అధికారము ఇచ్చినందుకు, క్రైస్తవులు తండ్రియైన దేవుని స్తుతిస్తారు (ఎఫెసీ. 1:20-23; 3:8-11).

2. ఆయన, "కుమారుడా ధైర్యముగా ఉండుము, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువుగలవానితో చెప్పెను. ఇదిగో శాస్త్రులలో కొందరు ఇతడు దేవదూషణ చేయుచున్నాడని తమలో తాము అనుకొనగా యేసు వారి తలంపులు గ్రహించి- మీరెందుకు మీ హృదయములలో దురాలోచనలు చేయుచున్నారు? నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా; లేచి నడువుమని చెప్పుట సులభమా? అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికా రము కలదని మీరు తెలిసికొనవలెను అని చెప్పి, ఆయన పక్షవాయువు గలవాని చూచి-నీవు లేచి నీ మంచమెత్తుకొని నీ యింటికి పొమ్మని చెప్పెను." మత్తయి 9: 2-6. సువార్తలలో తెలియజేయబడిన దేవుని కథలో, సాతాను కలహపు జట్టులలో బలహీనమైన ఒక దానిని ఈ వృత్తాంతము పరిచయము చేసినది. "ధర్మశాస్త్రోప దేశకులు" మరియు "పరిసయ్యులు" బాగా భక్తిపరులు, అతి స్వనీతిపరులు; నీచ హృదయము గలవారు; వాస్తవానికి వారు హంతకులు (లూకా 11:47-51). అపొస్తలు డైన పౌలు అనబడిన సౌలు, ఒకప్పుడు ఈ గుంపునకు నాయకుడుగా ఉన్నాడు (అపొ. కార్య. 7:57, 58). ఆయన అద్భుతములను మరియు బోధలను అగౌరవ పరచవలెనన్న ఉద్దేశముతో వారు యేసును బహిరంగముగా ఎదుర్కొన్నప్పటికి, వారు తరచూ ఆయన బోధనా సాధనములుగా మారినారు. ముఖ్యంగా వారు చెడ్డ పిల్లలుగా ప్రవర్తించినప్పుడు, వారు చెడ్డ పిల్లలుగా గుర్తించబడునట్లు, యేసు తన ఉపమానపు కథలలో వారిని బంధించేవాడు. మత్తయి 21:45; లూకా 11:14-20 చూడండి. అయితే, అతి ప్రాముఖ్యముగా, పాప క్షమాపణ అంశము కూడ పరిచ యము చేయబడినది.

ఆయన క్షమించబోవు పాపముల కొరకు సిలువపై మరణించక ముందు, యేసు పాపములు క్షమించు అధికారము కలిగియున్నాడు. మార్కు 8:31; 16:15, 16 చూడండి. ఆదాము హవ్వలు, ఆయన మొదటి నిబంధన మీరిన దగ్గర నుండి యేసురక్తములో ఆయన క్రొత్త నిబంధన ఇచ్చునంత వరకు, తన నిబంధనల యందు విశ్వాసముతో జీవించిన ప్రజల పాపములను దేవుడు క్షమిస్తున్నాడని మనము అర్థము చేసికొనినాము. యోహాను బాప్తిస్మము ప్రకారము, మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందిన ప్రజలను కూడ ఇది కలిగియున్నది. వారందరి పాపములు మరియు క్రైస్తవుల పాపముల కొరకు కూడ యేసు మరణించినాడు (రోమా 3:21-26; హెబ్రీ. 9:15; 11: 39, 40).

మానవుల చరిత్రలోనికి యేసుక్రీస్తును పరిచయము చేయుటకు ఈ పాఠములో పైన చెప్పిన భాగము అంకితము చేయబడినది. అది బైబిలు చరిత్ర మాత్రమే కాదు; కాలము, స్థలములో పట్టుటవలన అది ప్రపంచ చరిత్రయైయున్నది. ఇది లేవీయ యాజకత్వ కాలపు దేవుని ప్రజల యొక్క కొనసాగింపు కథయైయున్నది. అపొస్తలుడైన పౌలు అగ్రిప్ప రాజుతో చెప్పినట్లుగా "ఇది యొక మూలను జరిగిన కార్యము కాదు" అపొ. కార్య. 26:26. అబ్రాహాము సంతానమునకు దేవుని రాజ్యమును విజయవంత ముగా బోధించుటకు యేసు ఎలా సిద్ధపడినాడో మనము చూచియున్నాము. ఈ పాఠములో మిగిలిన భాగము, **దేవుని రాజ్యపు ఆత్మీయ జీవితమును పరిచయము చేయుటకు, ప్రజలు అర్థము చేసికొనిన ప్రకృతి ధర్మమును యేసు ఉపయోగించుటను గూర్చి ఉంటుంది.** యేసు దేవుని రాజ్యమును స్పష్టముగా బోధించి, అపొస్తలులు దేవుని రాజ్యమును ప్రకటించవలెనని వారికి నేర్పినప్పటికి, నేడు దేవుని రాజ్యమును గూర్చి అనుభవపూర్వకముగా బోధించుట మనము వినము. అది ఉండవలసిన విధానములో దానిని ఉండనిద్దాము, రాజ్యమును గూర్చి మనమెలా నేర్చుకొంటున్నాము అనునది సమస్య అని మనమనుకొందాము.

క్రైస్తవులు, మనము చూడలేని విషయములను గూర్చి దేవుని వాక్యమును చదువుట ద్వారా నేర్చుకొంటాము. అవి ఆత్మీయ సంగతులు, అయినప్పటికి, అవి భౌతిక సంగతుల కన్న వాస్తవమైనవి. భౌతికమైన విషయములు చూడగలుగునట్లు మాత్రమే మానవుల కళ్ళు దేవునిచేత రూపింపబడినవి. వెలుతురునకు ఆధారమైనది భౌతిక వస్తువులను తాకినప్పుడు, ఆ ఆధారము నుండి వెలుగు తరంగములు అను వర్తించు విధానములో తిరిగి రూపమేర్పరుస్తాయి. ఆ వెలుగు తరంగములు ఉన్న చోటు నుండి మన కళ్ళు వాటిని గ్రహించి మన మెదడుకు చేరవేస్తాయి. ఆ వస్తువును మనము మొదటి సారి చూచినట్లయితే, "అదేమిటి?" అని అడుగుతాము. ఎరిగిన వ్యక్తి, "అది యాపిల్ చెట్టు" అని చెబుతాడు. ఈ వెలుగు తరంగముల ద్వారా రూపింపబడిన ఆకారముతో, మనచెవులలో వినబడిన మాటలను, మన మెదడు లలో ఉన్న జ్ఞాపక శక్తిలో

నిక్షిప్తము చేసికొను సామర్థ్యమును మనము కలిగియున్నాము. లోకసంబంధమైన విషయములను మనమెలా నేర్చుకొంటున్నామో దానిని గూర్చిన ప్రకృతి ధర్మమిది. ఈ విధముగా నేర్చుకొనునట్లు దేవుడు మనలను రూపించినాడు.

ఇవ్వబడిన దృశ్యములో యాపిల్ చెట్టుకు బదులు మనము అనేక విషయాలు జత చేయవచ్చును, అయితే మనము వాటిని ఒకదాని తరువాత మరొక దానిని చెప్పగలగవలెను. మనము యాపిలు చెట్టును, యాపిలు తోటను పెంచుటకు కావలసిన పొలము, సూర్యకాంతి మరియు నీళ్ళను గూర్చి తెలిసికొనవచ్చును. ఇది యాపిలు చెట్టు, ఇది పొలము మొ॥వి ఎరుగుట ద్వారా, మన జ్ఞాపక శక్తిలో వీటిలో ప్రతి వస్తువును గూర్చి మనమొక అవగాహన కలిగిఉంటాము. ఈ సమాచారముతో, మనము మార్కెట్‌లో కొను యాపిలు పండ్ల ఉత్పత్తి ప్రక్రియను అర్థము చేసికొనుట ప్రారంభింపవచ్చును. దృశ్యమంతటిని చూపించు అనేక వస్తువులలో ఒక దానిని గూర్చే మనము ఎరిగినట్లయితే, మొత్తము దృశ్యమును గూర్చి మనము తెలిసికొనలేము. ప్రతి వస్తువును మనము వ్యక్తిగతముగా తెలిసికొనవలెను. అవి ఉద్దేశింపబడిన ఫలములు ఫలించునట్లు ఒక దాని కొకటి ఎలా పనిజేస్తాయో అప్పుడు మనము ఆలోచించవచ్చును.

ప్రకృతి ధర్మము యొక్క పనిని వివేచించుటకు, నేర్చుకొనుటను గూర్చి ఇది వాస్తవమైన ప్రాథమిక ఆలోచన అయినప్పటికి, ఈ నేర్చుకొను ప్రాథమిక ధర్మము, అనేకమంది క్రైస్తవులలో వ్యక్తిగత బైబిలు అధ్యయనము మరియు సంఘ బైబిలు తరగతులలో పూర్తిగా తప్పిపోయినట్టుగా కనిపిస్తుంది. బైబిలులో సాధారణ దృశ్యమును గూర్చి నేర్చుకొను మొదటి నియమము, కథలోగాని, పత్రికలోగాని లేక కీర్తనలోగాని వ్యక్తిగత విషయమును అర్థము చేసికొనుట. ఆలోచించుటకు ఇది కొంత సమాచార మునిస్తుంది. ఒకవేళ మన "తెలివికి సంబంధించిన పేజి" ఖాళీగా ఉన్నట్లయితే, ఆలోచించుటకు మనకేమి ఉండదు. ఒక వేళ ఒక విషయమును గూర్చిన జ్ఞానమే మనము కలిగియున్నట్లయితే, అది ఇతర విషయములతో కలిసి ఎలా పనిజేస్తుందో మనము అర్థము చేసికొనలేము. విషయములన్ని కలిసి పనిజేస్తున్నాయి కాబట్టి అనేక విషయములలో, ఆ గ్రంథ భాగమును గూర్చి గ్రంథకర్త ఉద్దేశమును అర్థము చేసికొనుటకు సందర్భము కోరబడుతుంది. కొన్ని యేసు బోధలు ఒంటిగా నిలబడతాయి. ప్రతి విషయమును గూర్చి కావలసిన జ్ఞానమును మనము సేకరించి వాటి ఉనికియొక్క ఉద్దేశమును ఉత్పత్తి చేయుటకు ఆ విషయములు ఒక దానితో ఒకటి ఎలా పని చేస్తాయో ఆలోచించుటకు నిర్లక్ష్యము చూపితే, మనము నేర్చుకొనలేము. జ్ఞానము సంపాదించుట; మనము చూడలేని ఆత్మీయ విషయములు నేర్చుకొనుటకు ముఖ్య మైనది. లోక సంగతులు నేర్చుకొనునట్లుగానే, ఆత్మీయ సంగతులు నేర్చుకొను సూత్ర ములు ఉంటాయి. ఈ విధముగా దేవుడు, నేర్చుకొనుటకు మన మెదళ్ళను "చేతితో -చుట్టినాడు." **అయినప్పటికి, ఆత్మీయ సమాచారమును సేకరించు పద్ధతి మరియు ఆధారము సహజముగా నేర్చుకొను దానికి భిన్నమైనవి.**

బైబిలులోని ఆయన వాక్యము ద్వారా దేవుడు మనతో మాట్లాడుట వినుట ద్వారా మాత్రమే మనము ఆత్మీయ సంగతులను నేర్చుకొనగలము. దేవుని వాక్యములో తెలియజేయబడిన దానికంటె ఎక్కు మానవులకు తెలియదు (మత్తయి 16:23; 2 కొరింథీ. 3:5). పరిశుద్ధాత్మ ద్వారా ఆయన వాక్యము మనకు అందుబాటులోనికి తేబడినది; కాబట్టి, అది దేవుని మనస్సునుండి వచ్చినది. దేవుని ఆత్మకు దేవుని సంగతులు తెలియును మరియు ఆయన ఆత్మ బైబిలు సందేశమును, "ఆత్మసంబంధ మైన సత్యములను, ఆత్మ సంబంధమైన మాటల"లో మనకిచ్చియున్నాడు. ఆయన ప్రజలందరిలో విశ్వాసమును పుట్టించుటకు దేవుని మాటలు వ్రాయబడుట వలన, అది కొద్దిమంది చేత మాత్రమే కాక గుంపుల చేత కూడ అర్థము చేసికొనబడవచ్చును. పరిశుద్ధాత్మతో సహవసించు క్రైస్తవులు ఈ ఆత్మీయ సత్యములను, మాటలను అర్థము చేసికొనగలరు. ఇది పరిశుద్ధాత్మడు మనమాలోచించి నేర్చుకొనుటకు శక్తినిచ్చుటను బట్టికాదు గాని అది మనము పరిశుద్ధులము అవుట వలన; కాబట్టి, సత్యములను గ్రహించుటకు మనము ఆత్మీయ మనస్సును కలిగియున్నాము. మనము క్రీస్తు మనస్సును కలిగియున్నాము. 1 కొరింథీ. 2:10-16 చూడండి. పరిశుద్ధ పరచబడని వ్యక్తి పరిశుద్ధాత్మతో సహవాసములో ఉండడు; లేక అతడు, ఆమె ఆత్మసంబంధమైన బోధలను అర్థము చేసికొను శక్తిగలవారు కారు. దేవుని రాజ్యమును గూర్చి మనము నేర్చుకొను ఆత్మసంబంధమైన విషయములు మన జీవితములకు శక్తినిస్తాయి (1 కొరింథీ. 4:20). దేవుని రాజ్యములో మన పౌరసత్వము మనలో శక్తి అవుతుంది (ఫిలిప్పీ. 3:20).

"యేసు-నేనే మార్గమును, సత్యమును, జీవమును" యోహాను 14:6. యోహాను ముందుమాటకు మనకున్న సంబంధములో మనకు విశ్వాసములేనట్లయితే, దేవుని ఆత్మీయ రాజ్యములో మన స్థానమును అర్థము చేసికొనుటకు మనము క్లిష్ట సమయమును కలిగిఉంటాము. దేవుని కుమారులుగా తమ గుర్తింపులో విశ్వాసము లేని వ్యక్తి, యేసు రాజ్యమును గూర్చి ఏమి బోధించినాడో అర్థము చేసికొనలేని క్లిష్ట పరిస్థితులలో ఉంటాడు. దేవుని రాజ్యమున్నదని ప్రజలను ఒప్పించుటకు యేసు బహుగా కష్టపడినాడు. యేసు దేవుని మహోన్నత రాజ్యమును గూర్చి ప్రతి విషయమును వివరించు ప్రయత్నము చేయలేదు. ఒకవేళ ఆయన అన్ని విషయములు వివరించినను, మనము అర్థము చేసికొని ఉండెడి వారము కాము. మోషే ఇశ్రాయేలీయులకు చెప్పి నట్లుగా, మన తండ్రి రాజ్యములో మన స్థానము కొరకు మనమేమి నేర్చుకొనవలసి యున్నదో దానినే ఆయన బోధించినాడు (ద్వితి. 29:29). మనముపయోగించు భౌతిక వస్తువులు దేవునికి

చెందినవి. మానవుల ఆత్మ దేవుని దగ్గరనుండి వచ్చినది; కాబట్టి, ప్రతి వ్యక్తి దేవునితో స్థానము కలిగియున్నాడు. లూకా 16:10-12 చూడండి. దేవునికి సంబంధించిన దానిపై మంచి గృహనిర్వాహకులవలె మనము తీర్పుపొందక పోయినట్ల యితే, హక్కుగా మనకేమున్నదో దానిని మనము పొందలేము. లూకా 16:1-15 చూడండి.

దేవుని రాజ్యము నుండి దేవుని మనము వేరు చేయలేము; కాబట్టి, దేవునియందు విశ్వాసముంచుట దేవుని రాజ్యమునందు విశ్వాసముంచటమే (1 తిమోతి 6:15, 16). దేవునితో న్యాయమైన మన స్థానమునకు సంబంధించిన దేవుని రాజ్యము యొక్క "దృక్పథమును" బయలుపరచుటకు యేసు వచ్చినాడు. మన ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవి, అవి తిరిగి మరల దేవుని దగ్గరకు వెళ్ళుటకు నియమించబడినవి. తన కుటుంబమును మహిమ గృహమునకు తెచ్చునట్లు దేవుడు యేసుక్రీస్తు కొరకు ఎదురుచూస్తున్నాడు (హెబ్రీ. 2:10). కాబట్టి, దేవుని జీవములోనికి క్రైస్తవులు వాటి ద్వారా ఎదుగునట్లు, యేసు రాజ్యపు జీవితమును మరియు అందలి సూత్రములను తెలియజేయుటకు చాలా జాగ్రత్త తీసికొనినాడు (మత్తయి 5:48; 1 యోహాను 4:16). మన జీవితములకు వెలుగుగా యేసును మనము అంగీకరించిన తరువాత, ఆయన ఉపమానములు, దేవుని రాజ్యములో క్రైస్తవుల జీవితములకు వ్యక్తిగత అర్థము కలిగి ఉంటాయి. జీవ నియమమును బోధించుటకు ప్రకృతి నియమములను ఉపయో గించిన ఆయన ఉపమానములు కొన్నిటిని పరీక్షించుట ద్వారా మనము ఈ పాఠమును ముగించుదము. ఉపమానముల పూర్తి అధ్యయనము కొరకు "యేసు ఉపమా నములు" అని పేరు పెట్టబడిన నా పుస్తకము చూడండి. అది నా వెబ్‌సైట్‌లో కూడఉన్నది.

యేసు దేవుని రాజ్యము బోధించుటకు బయలు వెళ్ళినప్పుడు, ఆయన అనేక ఉపమానములను ఉపయోగించినాడు. దయచేసి, మత్తయి 13:3-9 (భౌతిక లోకములో ప్రకృతి నియమము ప్రజలు అర్థము చేసికొనిరి), 18-23 (యేసు బోధించిన ఆత్మీయ రాజ్యములో జీవనియమము) చదవండి. లూకా 8:4-8, 11-15 కూడ చూడండి. వ్యవసాయ ట్రాక్టరు అభివృద్ధిపరచక ముందే యేసు శ్రోతలలో అత్యధిక మంది ప్రజలు విత్తనము, నేలను గూర్చిన ప్రకృతి నియమమును అర్థము చేసికొని యున్నారు. పెద్ద పట్టణాలలో ఉన్న కొందరికి దీనిని గూర్చి మరల బలమిచ్చు (వివ రించు) కార్యక్రమము అవసరం కావచ్చును, కాని విత్తనము, నేలను గూర్చి నేర్చుకొనుట వారికి కష్టము కాదు. ఆత్మ సంబంధముగా ప్రజల మనస్సులలో ఏమి విత్తబడినదో దానిని వివరించుటకు మత్తయి, 19వ వచనములో "రాజ్యమును గూర్చిన వాక్యము" అను పదము ఉపయోగించినాడు; లూకా, 11వ.వచనములో "విత్తనము దేవుని వాక్యము" అను పదమును ఉపయోగించినాడు. కాబట్టి, సువార్తలలో యేసు బోధించిన మొత్తము కాకపోయిన అధిక భాగము దేవుని రాజ్యమును గూర్చినది. ఎందుకంటె, ఆయన ఎల్లప్పుడు దేవుని వాక్యమును బోధించినాడు (యోహాను 7:16). "దేవుని వాక్యము" అనునది ఒక అంశము ఎలాకాదో అలాగే దేవుని రాజ్యము బైబిలులో కేవలము ఒక అంశము కాదు అని దీని అర్థము. దేవుని రాజ్యము, మానవుల కొరకైన దేవుని వాక్యమునకు "ముందుమాట," ఈ పుస్తకము యొక్క ముందుమాటను చూడండి.

యేసు ఉపమానములలో ఏర్పాటు చేసిన నాలుగు వేరు వేరు అర్హతలు గల నేల ద్వారా లోకములోని పరిపక్వత చెందిన ప్రజలందరు తెలియజేయబడినారను వాస్తవమును కేవలము అంగీకరించుట ద్వారా దేవుని రాజ్యపు జ్ఞానము పొందవచ్చును. దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచుండగా విత్తనము దేవుని వాక్యమని యేసు బోధించినాడు. క్రైస్తవులు, మన ఆత్మీయ ఎదుగుదలను గూర్చి తెలిసికొనవలసిన దేవుని రాజ్యవైఖరి నేర్చుకొనుట చాలా సాధారణమైన సంగతి. మనము నేల దేవుని రాజ్య సందేశము విత్తనము. విత్తనము మంచిది మన ఆత్మీయ ఎదుగుదల మరియు ఉత్పత్తిలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే, మనలను మనము పరీక్షించుకొనవలసి యున్నది. మనము నేల. సమస్య నేలది మరియు అది ఏ జీవితపు పెట్టెలో ఉన్నదో ఆ పరిసరానిది, దానిలో మొదటి, రెండవ మరియు మూడవ నేలల ప్రజలు చిక్కు బడినారు. మనలను మనము మెరుగుపరచు కొనవచ్చును, అయితే మనము దేవుని రాజ్యపు "జీవిత పెట్టె"లోనికి మారాలి. యేసు "ఈ ఉపమానము మీకు తెలియలేదా? అలాగైతే ఉపమానములన్నియు మీకెలాగు తెలియుననెను" మార్కు 4:13.

మత్తయి 5-7 అధ్యాయములలో "కొండమీద ప్రసంగము."గా ఏది సూచించ బడినదో, అది దేవుని రాజ్యములో మానవులను గూర్చిన సమాచారమును బయలు పరుస్తుంది. ఈ దీర్ఘ సంభాషణను క్రమముగా అధ్యయనము చేయుటకు ఈ పాఠ ములో స్థలము లేదు. "కొండ మీద ప్రసంగము" అని పేరు పెట్టబడిన నా పుస్తకమును దయచేసి చూడండి లేదా దానిని నా వెబ్‌సైట్‌లో చదవండి. ఇదే సందేశపు సంగతులు లూకా సువార్తలో కనుగొనబడతాయి; అయితే, భాగములు వివిధ అన్వయింపులలో వాడబడినవి.

ఆయన రాజ్యములో కుమారులుగా ఉండుటకు దేవుడు మనలను సృజించి నాడని అర్థము చేసికొనిన తరువాత, దేవుడు మనలను సృజించిన విధానములో రాజ్యపు జీవితము ఎలా సంబంధము కలిగి ఉంటుందని క్రైస్తవులు తెలిసికొనవలెను. ఆయనలో (యేసు) **జీవముండెను;** ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. నేర్చుకొని, విశ్వసించుటకు రాజ్యము యొక్క ఉద్దేశము కష్టమైనది కాదు. నమ్ముట మనేది సమస్యకాదు. మనము నమ్మినది మనకు భూమిమీద మరియు మరణా నంతర జీవితములో నెరవేర్చబడిన జీవమును మనకిస్తుందని విశ్వసించటములో మన సమస్య ఉండి ఉండవచ్చును. ఇది మత ప్రజలు ఎదుర్కొనుటకు ఇష్టపడని సవాలు కావచ్చును; కాబట్టి, వారు దేవుని రాజ్యమును నేర్చుకొన నిష్టపడుటలేదు. అనేకులు బాప్తిస్మము

మరియు ఆరాధనను గూర్చి మాత్రమే తెలిసికొన కోరు కొంటున్నారు. ఇతరులు, "నేను యేసునందు నమ్మిక యుంచినాను" అను మతమును మాత్రమే కోరుకుంటున్నారు. అయితే, మనము నమ్మిన దానిని విశ్వసించటమే విశ్వాసము. మనము దేవుని నూతన నిబంధనను అంగీకరించినట్లయితే, అది జీవిత కాలపు పరిశోధన అవుతుంది (హెబ్రీ. 10:16). "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనిన యెడల ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నాయంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును" యోహాను 7:17 అని యేసు చెప్పినాడు. ప్రజలందరు వారు ఎన్నుకొనని "పెట్టెలో జన్మించుట" వలన, పరిపక్వత చెందిన ప్రజలు మన కొరకైన దేవుని చిత్తమునందు మన విశ్వాసముంచుటకు ఎన్నుకొనవలసి యున్నది.

మనము దేవుని విశ్వసించుటకు ఎన్నుకొనక పోయినట్లయితే, "నరమాత్రులు" ఇవ్వజూపు దుష్టక్రియలయందు మన విశ్వాసము నుంచుతాము. దయచేసి మత్తయి 13:24-30, 36-43 చదవండి. ఈ ఉపమానములో దేవుని రాజ్యములో, ఆయన సమస్త సృష్టి మరియు పరలోకము కూడ చేర్చబడి ఉంటుంది. రాజ్యమును గూర్చిన యేసు బోధలు, దేవుని క్రైస్తవుల తండ్రిగా మరియు మనలను ఆయన పిల్లలుగా, స్పష్టముగా స్థాపిస్తాయి (మత్తయి 5:9; మార్కు 3:33, 34; లూకా 6:35). భౌతిక లోకములోని చిన్నపిల్లలంతా దేవుని రాజ్యపు పౌరులైయున్నారు (లూకా 18:16, 17). యేసు బోధలు తిరస్కరించిన ప్రజల జీవితములలో సాతానుడు పనిచేయుట ద్వారా, మనుష్యులలో దేవుడు సృజించిన సహజ అవసరతల తృప్తి కొరకు, వాడు అనేక ప్రణాళికలను ఇవ్వజూపుతాడు. పిల్లలు "మంచి చెడులు ఎరుగు" బాధ్యత కలవారగు వరకు "దుష్టుడు" వారిని ముట్టలేడు. కుమారులను మహిమకు తెచ్చుటకు దేవుడు యేసుకు ఇచ్చిన "దేవుని పరిపాలనా పరిధి," యేసు ఉపమానములో ఏర్పాటు చేయబడినది. దేవుడు సాతానుకు రాజ్యమును అనుమతించినాడు అను వాస్తవ మునకు బదులు, దేవుడు సర్వశక్తుడైయున్న లోకములో అది ప్రజలను కలిగియున్నది. యేసు కథానాయకుడు సాతాను విరోధి. భూమిమీద పరిపక్వత చెందిన వివిధ తరగతుల ప్రజల నుండి ఆ రాజ్యము కొరకు పౌరులను సంపాదించుట కథాంశము (అపొ. కార్య. 26:18). దేవుని కథలో కథాంశపు తీర్మానము(ముగింపు)ను కూడ ఈ ఉపమానము తెలియజేస్తుంది. "కోత యుగసమాప్తి" 39వ. వచనము. దేవుడు తన పిల్లలను ప్రత్యేకపరచుకొంటాడు, మిగిలిన వారు నిత్యము సాతానుతో వేదన పడునట్లు విడిచి పెట్టబడతారు. ఇది మానవ జాతి యొక్క ఆయన సృష్టిని గూర్చి దేవుని కథ యొక్క ముగింపు.

"పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలి యున్నది. అది విత్తనములన్నిటిలో చిన్నదే గాని పెరిగినప్పుడు కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును" మత్తయి 13:31, 32. యేసు సాధారణమైన ప్రకృతి నియమమును తెలియజేసినాడు. వారిలో దేవుని రాజ్యము యొక్క ఆత్మీయ జీవితము ఎలా ఉంటుందో చూచుట కొరకు యేసు శ్రోతలందరు చేయవలసిదేమంటే కేవలము రెండు మాటలను మార్చుట. మనము క్రైస్తవులమయితే, "పొలము" అను మాటను మనపేర్లకు మార్చుకొనవచ్చును. "దేవుని వాక్యము" ద్వారా మన జీవితములు నడిపింపబడుట ప్రారంభించిన తరువాత, ఆవగింజలోని మార్పులు మన ఆత్మీయ ఎదుగుదల క్రమమవుతుంది. దేవుని రాజ్య సందేశము పులిపిండి లాంటిది. దయచేసి మత్తయి 13:33 చదవండి.

అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయపు సంఘటనలు జరిగిన తరువాత మత్తయి తన సువార్తను వ్రాసినాడు. వేలకొలది తిరిగి జన్మించిన విశ్వాసులు యేసు ఉపమానములోని "చెట్టు" అయినారు. దేవుని రాజ్యమును బోధించిన ఫిలిప్పులాంటి క్రైస్తవుల ద్వారా రాజ్యపు విత్తనము ఎక్కడ నాటబడినదో, వారి హృదయములు, మనస్సులు ఆ పొలముగా మారినవి (అపొ. కార్య. 8:4, 12; 1 కొరింథీ. 3:5-17). ఉపమానములు, దేవుని రాజ్యమును సాధారణముగా అర్థము చేసికొనునట్లు చేస్తున్న ప్పటికి, జీవితకాలము నేర్చుకొనుట మరియు క్రైస్తవ జీవితము జీవించుట చేరియున్న ఆత్మీయ ఎదుగుదల క్రమమే, బలమైన చెట్టుగా మారేక్రమము. దయచేసి హెబ్రీ. 12:1-14 ఆలోచించండి.

ఒక సువార్తికుడు క్రీస్తు శరీరములో సేవచేయు "దృక్పథము" నుండి "దేవుని రాజ్యము ఎలాంటిదో" యేసు తెలియజేసినాడు. దయచేసి మార్కు 4:26-29 చదవండి. అతడు/ఆమె విత్తనమును చెదరగొడుతున్నారు. సువార్తికుల పనికి సంబంధించి "పుల్‌పిట్ బోధ" సరిగా తగినట్లుగా ఉండుటలేదు. "చెదరిపోయిన" వాక్యము తప్పిపోతుంది (అపొ. కార్య. 8:4). దేవుని రాజ్యము మరియు ఆయన కుమారులోనికి మన "విశ్వాస ద్వారము"ను తెరచుటకు మనకు సహాయపడు అనేకమైన యేసు పాఠములు సువార్తలలో ఉన్నవి. ఈ పాఠములోని ఒకటి, రెండు భాగముల యొక్క గురి, మన కొరకు మనము సువార్తలు చదువుకొనగలుగు నట్లు మనలను ప్రోత్సాహ పరచుటయైయున్నది. దేవుని రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారము"ను నిరంతరము విస్తృతముగా తెరచుట కొరకు క్రింది విషయములు మన మనస్సులో ఉంచుకొన వలసియున్నది. అవి మనము క్రొత్త నిబంధన చదువు పద్ధతిలో మార్పు కలుగజేయు వరుసక్రమమైన ఆలోచనలు. ఈ జీవిత నియమములలో మరియు ఈ పుస్తకములో పైన చెప్పిన వరుస క్రమ అంశములలో మన విశ్వాస స్థాయి, దేవుని రాజ్యమును గూర్చి యేసు బోధలను మనమోలా చదువుతున్నామను దానిపై ఆధారపడి ఉంటుంది.

ప్రజలందరు దేవుని కుమారులుగా ఉండుటకు సృజింపబడినారు.

యేసు దేవుని కుమారుని యొక్క జీవమైయున్నాడు.

ప్రతి క్రైస్తవుని జీవితమునకు ఆయన వెలుగైయున్నాడు. రాజ్యమును జీవించి, బోధించుట ద్వారా ఈ జీవమును బయలు పరచుటకు ఆయన వచ్చినాడని నమ్మువారి కొరకు:

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాస ముంచినవారికి, దేవుని పల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని రక్తమువలననైనను శరీరేచ్ఛవలననైనను మానుశేచ్ఛ వలన నైనను పుట్టినవారు కారు" యోహాను 1:12, 13.

పైన చెప్పబడిన దేవుని ఉద్దేశమునుబట్టి, యేసు మానవులకు సత్యమును, కృపను తెచ్చియున్నారు (యోహాను 1:17).

యేసు సిలువపై మరణించు గడియ వచ్చినప్పుడు: "తండ్రీ ఈ గడియ తటస్థింప కుండ నన్ను తప్పించుము; అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకువచ్చితిని. తండ్రీ, నీ నామము మహిమ పరచుమని చెప్పెను" యోహాను 12:27, 28.

ఆయన తన బహిరంగ పరిచర్య ప్రారంభములో ఇలా చెప్పినాడు, "నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందు నిమిత్తమే నేను పంపబడితిని" లూకా 4:43.

మనము, సృష్టిలో మానవులను సృజించు దేవుని ఉద్దేశమునకు మరియు దేవుని కృపకు మధ్య సరితూకమును కాపాడవలసియున్నది. ఆయన కుమారుడు మ్రానుపై సిలువ వేయబడినాడు ఎందుకంటె, సృష్టిలో దేవుని ఉద్దేశము నెరవేర్చ బడుటకు అది అవసరమైయున్నది. 2 తిమోతి 1:8-12 చూడండి.

సృష్టిలో దేవుని ఉద్దేశము, మానవుల పాపముల కొరకు సిలువపై మరణించుటకు తన కుమారుని పంపుట కాదు. సృష్టిలో ఆయన ఉద్దేశము యేసు కొరకు అనేక మంది కుమారులను తీసికొనివచ్చుట (హెబ్రీ. 2:10). యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, తండ్రియైన దేవునితో కలసి మనలను ఇప్పుడు "మహిమ నుండి అధిక మహి మకు," ఆ తరువాత మనకొరకు యేసు వచ్చినప్పుడు "మహిమ, ఘనత, సమాధా నము" కొరకు కదిలించుటకు, ఈ ముగ్గురు విశ్వాసులైన ప్రతి క్రైస్తవునితో పూర్తిగా చేరి యున్నారు (2 కొరింథీ. 3:18; 13:14; రోమా 2:10; 1 థెస్స. 4:15-18).